

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పావనీమణిపాల్‌రెడ్డి, కొత్త రామారావు



ప్రచారంలో భాగంగా ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో మంగళహారతులతో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

# అన్ని రంగాల్లో 'ఉప్పల్' అభివృద్ధే లక్ష్యం

- బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- పలు డివిజన్లలో ముమ్మర ప్రచారం..
- ఇంటింటికి తిరుగుతూ.. అభివృద్ధిని వివరిస్తూ ముందుకు..

చర్లపల్లి /రామంతాపూర్, అక్టోబర్ 29 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, స్థానిక రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కొత్త రామారావు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి భారీ మెజారిటీ సాధించే దిశగా నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లోని స్థానికులు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొసం ఎకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను నమ్మించేందుకు అమలు కానీ హామీలను గుప్పిస్తున్నారని, వీరికి ప్రజలు తగు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, నాయకులు బేతాల బాల్‌రాజు, శేర్ మణెమ్మ, మహిళ అధ్యక్షురాలు శిరీషారెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రెడ్డి, రహీం, గొలి శ్రీను, కృష్ణ, గిరి, మొగులయ్య, యాకయ్య, రాజిరెడ్డి, దుర్గ, సజ్జ రామతులసీ, తదితరులు

**బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

చర్లపల్లి, అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ .. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని సీతారాం నగర్, మారుతీనగర్, కటింగ్ కాలనీ, టీచర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ఇంటింటా ప్రచారంను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ప్రచారంకు మంచి ఆదరణ లభిస్తుందని, ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నా రు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారంను నిర్వహిస్తున్నామని తెలిపారు. డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు బూత్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారంను ముమ్మరం చేశామని, ప్రచారంకు అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సారా అనిల్, జాండ్ల సత్తిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుగౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, కడియాల యాదగిరి, కొమ్ము రమేశ్, సానెం రాజుగౌడ్, నర్సింహా వంశరాజ్, ధనుజంయ్యగౌడ్, కొమ్ము సురేశ్, మహిపాల్‌రెడ్డి, ముత్యాలు, పరశురాం, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, సత్తెమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్ గాంధీనగర్‌లో..**

రామంతాపూర్, అక్టోబర్ 29 :రామంతాపూర్ గాంధీ నగర్ బీఆర్ఎస్ నాయకులు తిప్పని సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్, ఎల్ఐసీ శ్రీనివాస్, రమేశ్, బాలాకుమార్, మైఖేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా డివిజన్ పరిధిలో..**

కాప్రా, అక్టోబర్ 29: కాప్రాలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం రోజు, రోజుకూ ఉధృతంగా సాగుతున్నది. ఆదివారం కాప్రా డివిజన్ పరిధి ఎల్లారెడ్డిగూడలో గులాబీ దండు ప్రచారం నిర్వహించింది. గడప, గడపకూ బీఆర్ఎస్ బృందాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేస్తూ , ప్రభుత్వ పథకాలపై కాలనీవాసులకు అవగాహన కలిపిస్తూ , ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

**ఉప్పల్‌గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం**

మల్లాపూర్, అక్టోబర్ 29 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని నియోజకవర్గంలో మల్లాపూర్ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని భవానీనగర్, కేఎల్‌రెడ్డి నగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసి అభివృద్ధి , సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# బండారి గెలుపునకు ఏకగ్రీవ తీర్మానం

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి తమ కాలనీ నుంచి 5 వేల ఓట్లు వేస్తామని నాచారం బ్రహ్మపురి కాలనీ వాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు ఆదివారం బండారిని కలిసి తీర్మానం కాపిని ఆయనకు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, అక్టోబర్ 29

# బండారి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటాం



బండారి లక్ష్మారెడ్డికే మా మద్దతు అంటూ తీర్మానం చేస్తున్న బ్రహ్మపురి కాలనీవాసులు

మల్లాపూర్, అక్టోబర్ 29 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతున్నామని మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురి కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి వారు ఏర్పాటు చేసిన సమావేశానికి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సమావేశంలో లక్ష్మారెడ్డిని సత్కరించి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాలనీవాసులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పాటు పడుతూ, సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించానని తనను గెలిపించుకుంటే మీకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విశ్వరూపచారి, యాకూబ్, నర్సింహ, శోభ, మల్లేశ్, భూపాల్‌రెడ్డి, ఉపేందర్‌యాదవ్, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్స్ అనుభవాలు

# నేటి యువతకు మార్గదర్శకం

### ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

రామంతాపూర్, అక్టోబర్ 29 : సీనియర్ సిటిజన్స్ అనుభవాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడలోని సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్ 9వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సందర్భంగా సావనీర్ 2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్స్ అనుభవాలను మనందరం ఆచరించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్, ఎల్డర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ మందాడి కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరి సీఎన్ రఘుప్రసాద్, డేకేర్ సెంటర్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఠాకూర్ ఇంద్రసింగ్, కోశాధికారి రాజారాం రెడ్డి, ఐఏఎస్ ఫౌండర్ అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి, భూమారెడ్డి, సల్ల చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, బద్దం భాస్కర్‌రెడ్డి, కాటెపల్లి రవీందర్‌రెడ్డి, నందికంటి శివ, కొంగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్, సీతారాంనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు



మల్లాపూర్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

# మైనారిటీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 29: ముస్లిం మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చి .. వారు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రాడివిజన్ సాయిబాబానగర్‌లో మసీదు కమిటీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీఎల్ఆర్ మాట్లాడుతూ.. మైనారిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే వాడుకున్నదని అలాంటి కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల ప్రయోజనాలను కాపాడింది కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మైనారిటీలకు రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, షాదీముబారక్, స్వయం ఉపాధి కల్పించడంతో పాటు, సబ్సిడీతో వాహనాలు కొనేందుకు ఆర్థిక సహాయం చేస్తూ వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడిందని బీఎల్ఆర్ తెలిపారు. ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్ , మసీదు కమిటీ ప్రతినిధులు, ఎంఐఎం ప్రతినిధి అఫ్రోజ్ పాల్గొన్నారు.

**COURT NOTICE**

**IN THE HON'BLE RANGA REDDY DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: L.B. NAGAR.**

**CC. No. 607 of 2022**

Between:
Sri. Col QR Haidry, S/o. Late AZ Haidry, …Complainant

AND

1.M/s. Harayana lifts Rep by Prop: Ramesh Kumar Verma,9493053320
2.Shashank( Business Partner) Rep of M/s. Harayana lifts …Opposite party's
(Both address:Old Address: Plot No. 28/26, Rd No. 3, Sri Sai nagar Colony, Mallapur, Hyd)

Opposite Parties No. 1 & 2 please take the notice that the above mentioned Complainant have filed CC No. 607 of 2022 before the HON'BLE RANGA REDDY DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: L.B. NAGAR for Consumer dispute Redressal filed by the Complainant against you both parties. The above matter stands posted to 21-11-2023, and as such the said court summons are returned by you both the parties , if any person/persons has or have any claim, interest etc,. of whatsoever nature in and over the above said matter, he/ they may appear before the above mentioned Commission at 10.30 AM on or before 21-11-2023 failing which the matter will be heard and decided in your absence holding you responsible for all costs and consequences thereof.

(BY ORDER OF THE HON'BLE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION)

**Sd/- ANIL KUMAR YADAV. B, ADVOCATE**
Off: 11-2-907/908, Habeeb Nagar, Near Bazar Ghat X Road, Nampally, Hyderabad-500001.,T.S.
Mobile: 9441887028/8790100159